

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 19 జూన్ 2025

పేజీలు 11


# కలెక్టర్ సార్... రావిగుంట చెరువును కాపాడండి



- పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ మైనింగ్ రెవెన్యూ అధికారులు
- మమ్మల్ని అడ్డుకునే దమ్ము, ధైర్యం ఏవరికీ లేదంటున్న మట్టి మాఫియా
- చెరువులో ఆగని గ్రావెల్, మట్టి అక్రమ తరలింపులు
- హిటాచీలు, జెసీబీలతో చెరువులో భారీగా తవ్వకాలు
- తెలుగుగంగా కాలువ పోర్లు కట్టలను సైతం తెగ్గొట్టి
- రహదారి ఏర్పాటు పట్ట పగలు టిప్పర్లతో మట్టి తరలింపు
- అక్రమంగా రవాణా జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- జిల్లా కలెక్టర్ అదేశాల సైతం బేఖాతార్
- ఇష్టారాజ్యంగా అక్రమంగా కోట్ల రూపాయలు మట్టి తరలింపులు
- కలెక్టర్ సార్, సీఎం, డిప్యూటీ సీఎం చొరవ తీసుకుని రావిగుంట చెరువును కాపాడాలని గ్రామస్తులు వేడుకోలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

అధికార పార్టీ నేతల అండ దండగలతో అక్రమార్కులు పోటా పోటీగా అక్రమ దందాకు పాల్పడు తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రు. రావిగుంటపాడు చెరువులో మటి అక్రమతరలింపులు చేస్తున్నా రు. మమ్మల్నీ అడ్డుకునే దమ్ము ధైర్యం ఏవరికి లేదంటు దర్జాగా - అక్రమ దందాకు పాల్పడుతూ తగ్గేదే లేదంటు అక్రమ తరలింపులు చేప డుతూ రెచ్చి పోతున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ అదేశాలను సైతం బేఖాతరు చేస్తు పట్ట పగలే అక్రమంగా గ్రావెల్,

మిగతా 8లో

రావిగుంట చెరువును మట్టి మాఫియా చెరబట్టారు. మట్టిమాఫియా రావిగుంట చెరువుపై కన్నేసి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి మట్టిమాఫియా రావిగుంట చెరువుపై తెగబడ్డారు. గ్రామస్తులే కాదు, ఏకంగా నాయకులు ధర్నాలు చేసిన, ఇచ్చిన అర్జీలకు దిక్కు లేదు. ఫిర్యాదులకు స్పందనలో స్పందన రాలేదు. పత్రికల్లో కథనాలు వచ్చిన ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ అధికారులు స్పందన లేదు. అమ్యమ్యాలకు తలొగ్గి తలాపాపం తిలపిడికెడు అన్న చందంగా మూడు పూలు ఆరు కాయలుగా మట్టి మాఫియాతో చేతులు కలిపి కోట్లు విలువ చేస్తే మట్టిని ప్రకృతి సిద్ధంగా ఉన్న చెరువులను పీల్చిపిప్పి చేసేసి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. పగలు.. రాత్రిళ్లు అన్న తేడా లేకుండా రెచ్చిపోతోంది. మాఫియా కన్నేసిన రావిగుంట చెరువు మాయమవుతున్నా.. అధికారులు కన్నెత్తి చూడటంలేదు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా అధికారులు అటు వైపు చూడటంలేదు. గ్రావెల్ అక్రమార్కులకు అధికారం అండ ఉండటంతో అధికారులు గంతలు కట్టేసుకున్నారా అంటే తవ్వకాలు జరుగుతున్న తీరునుబట్టి అర్థం చేసుకోవచ్చు. రావిగుంట చెరువును భారీ యంత్రాలతో ధ్వంసం చేస్తూ కుళ్లబొడుస్తున్నా.. నిత్యం లారీలు రయ్, రయ్‌మంటూ ప్రధాన మార్గాల్లోనూ పరుగులు పెడుతున్నాఅధికారులకు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని నీటిపారుదలశాఖ, మైనింగ్, రెవెన్యూ అధికారులకు లేఖలు రాసినా చలనం లేదు. ఫలితంగా రావిగుంట చెరువు క్రమేణా కుంచించుకుపోతోంది.

## 21న తిరుపతిలో 10వేల మందితో యోగా నిర్వహించాలి

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఈనెల 21న తిరుపతి తారకరామ స్టేడియం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు 21వ తేదీ జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రజలు. పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబందిత అధికారులకు దిశా నిర్దేశం చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తారకరామ స్టేడియంలో సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లను పగడ్బందీగా చెపట్టాలని వివిధ శాఖలకు చెందిన అధికారులకు సూచించారు. మునిసిపల్ కార్పోరేషన్ వారు శానిటేషన్, తాగునీరు ఏర్పాటు, వైద్యఆరోగ్య శాఖా వారు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లా పోలీస్ యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రించాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. పలు యునివర్శిటీల నుండి విద్యార్థులు, సిబ్బంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని వీసీలను ఆదేశించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని విద్యా

మిగతా 2లో

## మండల ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

**ప్రజలు చౌక దుకాణాల సేవలపై హర్షం**
**తహసిల్దార్ అరుణకుమారి**

**పాలసముద్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలో రెవెన్యూ కు సంబంధించిన ఏ సమస్యలైనా తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని మండల తహసిల్దార్ అరుణకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ పరంగా ప్రజలకు అందించే సేవలను మండలంలో పకడ్బందీగా అమలుపరుస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు

మిగతా 2లో



## కంపు కొడుతున్న ఆర్టీసీ బస్టాండ్

**ప్రయాణికులకు వసతులు కరువు**

**కోట, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో కోట ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా తయారయింది. వసతుల లేమితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కోట ఆర్టీసీ బస్టాండ్ ను నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. బస్టాండ్ ఆవరణంలోనూ, పరిసరాలను ఆయన పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో అపరిశుభ్రంగా ఉండడంతో శుభ్రం చేయాలని అధికారులు ఆదేశించారు. అయినా అధికారులు మాత్రం కుట్టించుకోవడం లేదు. ప్రధానంగా పురుష లబాత్రూంలకు మరమ్మత్తులపేరిట తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ఆవరణంలోని పరిసరాల్లోనే పురుషులు మల, మూత్ర విసర్జన చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో కనీసం తాగునీటి వసతి ఏర్పాటు చేయలేదు. అలాగే బస్టాండ్‌లో బస్సుల కోసం ఉండే ప్రయాణికులకు ఫ్యాన్లు కూడా వేయడం లేదు అసలే ఎండల ఉక్కపోతతో ప్రయాణికులు

మిగతా 2లో



## అభివృద్ధే అందరి అజెండా కావాలి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేపడదాం.. మేయర్ శిరీష**

**అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం.. కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి నగరపాలక సంస్థ నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే మనందరి అజెండాగా ముందుకు నడుద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లకు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరగగా కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. నగరంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న ప్రకాశం పార్కు, వినాయకసాగర్ నిర్వహణకు కావలసిన నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు. వర్షాల నేపథ్యంలో నగరంలోని ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించేందుకు, ఆయా వార్డుల్లో కమిషనర్ పర్యటనలో వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతి మేరకు



మిగతా 2లో

## రాష్ట్రంలో వైసీపీ అరాచకం సృష్టిస్తోంది

**కుప్పం, మేజర్‌న్యూస్:** వైసిపి నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం మహిళల మనోభావాలతో ఆడుకుంటున్నారని కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళలు మండిపడ్డారు. కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు బుధవారం నాడు తెలుగు మహిళలు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలో మహిళలపై జరుగుతున్న దాడులు దారుణం అన్నారు. అయితే ఆడవారిపై దాడులను టిడిపి అధినేత సహించేది లేదన్నారు. శిరీష పై జరిగిన ఘటనలో ప్రభుత్వం స్పందించిన తీరు ఇందుకు నిదర్శనం అన్నారు. మండల పరిధిలోని రాగిమానిమిట్ట గ్రామంలో నస్మా అను మహిళపై భౌతిక దాడులు జరిగితే వైసిపి పేటియం బ్యాచ్ ఈ దాడిని అత్యాచారం జరిగినట్టు ప్రచారం చేయడం మహిళల మనోభావాలను దెబ్బతీయడమే అంటూ మండిపడ్డారు. పైగా భౌతిక దాడులకు తెగబడ్డ వ్యక్తి వైసిపి నాయకుడేనని, వైసిపి మండల కో ఆప్షన్ సభ్యునిగా కొనసాగుతున్న అత్తర్, అతని కుటుంబ సభ్యులు ఈ దాడులకు పాల్పడ్డట్టు తెలిపారు. నిందితుడు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భారత్ అనుచరుడని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కాణిపాకం వెంకటేష్, డాక్టర్ వెంకటేష్, సాంబశివం, మహిళలు అనసూయమ్మ సుగుణమ్మ మండల పరిధిలో వివిధ హోదాలలో గల టిడిపి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## మహిళపై వైసిపి నాయకుడు దాడి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని నారాయణపురం గ్రామంలో మహిళపై జరిగిన దాడి మరవకముందే రాగిమానుమిట్ట గ్రామంలో మరో మహిళపై జరిగిన దాడి వెలుగు చూడడంతో నియోజకవర్గ ప్రజలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో మహిళలపై జరుగుతున్న వరుస దాడులను అరికట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాగిమానుమిట్ట గ్రామానికి చెందిన నస్మా అను మహిళపై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు అత్తర్ బుధవారం దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై బాధితురాలు మాట్లాడుతూ స్థానిక అంగన్వాడి ఉద్యోగిగా జీవనం సాగిస్తున్న తనపై వైసిపి నాయకులు రాజకీయ కక్ష పెంచుకున్నట్టు ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకుడు అంగన్వాడిలో విధులు నిర్వహిస్తున్న తనను ఉద్యోగం నుండి తీసివేస్తానంటూ మనోవేదకు గురి చేసినట్టు తెలిపారు. నిందితుడి చిత్రహింసలను భరించలేక తాను విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం నందే ఆత్మహత్యకు సైతం ప్రయత్నించినట్టు బాధితురాలు తెలిపారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి తనను రక్షించారని తెలిపారు. ఆనాటి నుండి తనపై కక్షభూనీన అత్తర్, అతని భార్య, అతని సోదరినితో కలిసి తన భర్త ముందే దాడి చేసినట్టు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్న తాము సమస్య పరిష్కారానికి పంచాయితీ మంచినీటి పైపుకు గేట్ వాల్ బిగించడం జరిగిందన్నారు. అయితే పాత కక్షాలను మనసులో ఉంచుకున్న నిందితులు నీటి సమస్యలు సాకుగా చూపుతూ తనపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో కత్తులు చేతపట్టి తనను చంపడానికి ప్రయత్నించారని, తన భర్త అడ్డుపడకపోయి ఉంటే తన ప్రాణాలు పోయేదని భయాందోళనకు లోనయ్యారు. తనపై దాడి జరగడంతో తన కుటుంబ సభ్యులు వైద్య సేవలను నిమిత్తం తనను కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. తనపై జరిగిన దాడిని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తన ఫిర్యాదు పై పూర్తి విచారణ జరిపి తమకు పోలీసులు న్యాయం చేయాలని కోరారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం :ఎమ్మెల్యే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా జీవితంలో నూతనోత్తేజం కలుగుతుందని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మణిరత్నం నగర్‌లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడారు. యోగా సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చనని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ముని రత్నం నగర్ ప్రాంతంలో గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతిగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకో వడం కోసం గుడ్‌మార్నింగ్ సూళ్లూరుపేట, గుడ్ మార్నింగ్ నాయుడు పేట కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రతి శుక్రవారం సూళ్లూరుపేటలోని తమ క్యాంపు కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజా వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పొదుపు గ్రూపులోని ఆర్పీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, పోలేరమ్మలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, ముత్యాలయ్య, మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా, నాయకులు పాల్గొన్నారు.



## 21న తిరుపతిలో 10వేల మందితో యోగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

శాఖా వారిని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యేల చూడాలని తెలిపారు. జిల్లా అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఉదయం 6 గంటలకెల్లా అందరు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, డి.ఆర్‌ఓ నరసింహులు, తిరుపతి ఆర్.డి.ఓ రామ్మోహన్, పలు యునివర్సిటీల వీసీలు,జిల్లా పంచాయతి అధకారి సుశీల దేవి, సాంఘిక సంక్షేమ అధికారి విక్రం కుమార్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖా అధికారి బాల కృష్ణ నాయక్, డి.ఎల్.డి.ఓ,పర్యాటక శాఖా రీజనల్ డైరెక్టర్, డి.టి.ఓ, మెప్మా పి.డి, డి.ఈ.ఓ, ఆర్.ఐ.ఓ, టి.టి.డి డీ.ఈ.ఓ స్విమ్స్ రుయా అధికారులు, ప్రైవేట్ విద్యాసంస్థల సిబ్బంది, రూరల్ అర్బన్ తహసిల్దార్‌లు , ఎం.పి.డి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న ఆర్టీసీ బస్టాండ్



(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బందులు పడుతున్నారు. కోట ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో పలు దుకాణాల ద్వారా అద్దెలు రూపంలో వేలాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ కోట బస్టాండ్‌లో ప్రయాణికులకు వసతులు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇకనైనా తగిన చర్యలు తీసుకోని కోట ఆర్టీసీ బస్టాండ్‌లో వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## మండల ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ ఆదేశాల మేరకు కృషి చేయడం జరుగుతోందని అన్నారు. అలాగే ప్రజలకు చౌక దుకాణాల ద్వారా నిత్య అవసరాలను గతంలో ఇంటి వద్దకే వాహనాల ద్వారా అందించే వారిని తద్వారా ప్రజలు కొన్ని సమస్యలను ఎదుర్కొనే వారు అని ఆ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా అందించే నిత్యవసరాలను చౌక దుకాణాల వద్ద అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం మండల పరిధిలో 24 చౌక దుకాణాల ద్వారా సకాలంలో నిత్యవసరాలను అందిస్తున్నామని దీనిపై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ మార్పును ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. అలాగే భూ సమస్యలపై సమస్యలు ఉన్న ఆ సమస్యలను ప్రతి సోమవారం మండలంలో నిర్వహించే పీజీ ఆర్ఎస్ ద్వారా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని తాసిల్దార్ అరుణ్ కుమారి తెలిపారు. మండలం తమిళనాడు సరిహద్దులు ఉండడంతో మండలంలోనికి సంబంధించిన వనరులు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా జరిగిందన్నారు. మండల పరిధిలోని సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత సేవలు విస్తృతం చేశామని అన్నారు.

## అభివృద్ధే అందరి అజెండా కావాలి





(మొదటిపేజీ తరువాయి)

సి.సి.రోడ్ల ఏర్పాటుకు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు కాలువల నిర్మాణానికి, అధికారుల అద్దె వాహనాలకు, వీధి దీపాల విభాగంలో ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న 38 మందికి మూడు వేల రూపాయల వంతున అదనంగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం నిధుల కొరకు నగరంలోని బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలం విక్రయం వాయిదా వేశారు, అలాగే హెల్త్ అసిస్టెంట్ పోస్టుల వ్యవహారం కోర్టులో ఉన్నందున రెండు అంశాలను వాయిదా వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిధుల లేక ఆగిపోయిందని, మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను విక్రయించి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ మేరకు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలాన్ని విక్రయించి పెండింగ్ లో ఉన్న నలభై శాతం పనులు పూర్తి చేసి పరిపాలన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారని ఆయన చెప్పారు. అయితే మున్సిపల్ స్థలం అమ్మకం ప్రతిపాదన సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ పదిహేను రోజుల్లో నివేదిక సిద్ధం చేశాక మరోసారి కౌన్సిల్ సమావేశమై నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే అభివృద్ధి పనులు చేద్దామని అన్నారు. సి. ఓ.సి. భవనం నిర్మాణానికి కావలసిన నిధుల సేకరణకు స్థలాలు విక్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని అన్నారు. కమిషనర్.మౌర్య మాట్లాడుతూ నగరంలో అన్ని వార్డుల్లో పర్యటించినప్పుడు వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళదామని అన్నారు.



## బాధితురాలను పరామర్శించిన టీడీపీ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం రాగిమానుమిట్ట గ్రామంలో చోటు చేసుకున్న ఘటనలో దాడికి గురై కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నస్మాను టిడిపి నాయకులు పరామర్శించారు. కడా కమిటి సభ్యులు డాక్టర్ సురేష్‌బాబు బాధితు రాలి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను విచారించారు. అనంతరం బాధితురాలికి మనో



ధైర్యాన్ని కల్పిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరఫున బాధితురాలికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను సహించేది లేదని, దాడికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్,విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, బెండనకుప్పం బాబు, రాజారామ్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, వానగుట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శ్యామసుందరరావు ఆద్వర్యంలోవృద్ధులకు అన్నదానం చేశారు. బుధవారం మద్యాహ్నం గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయిరాం వసతిగృహంలోని నిరాశ్రయలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.



## కూతురు కనిపించలేదంటూ తల్లి ఫిర్యాదు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక మంగళవారం రాత్రి నుంచి కనిపించడంలేదంటూ బాలిక తల్లి బుధవారం వాకాడు పోలీస్టేషన్లో లో పిర్యాదు చేసింది. తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు వాకాడు మండలం చినతోట గ్రామానికి చెందిన ఓ యువకుడు వేణ గోపాలపురం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను రాత్రి సమయంలో తన కారులో ఎత్తికెళ్లినట్లు తల్లి వాకాడు పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాకాడు సిఐ హుస్సేన్ బాషా తెలిపారు.

## డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ సేవలు విస్తృతం

**గూడూరు, మేజర్‌న్యూస్:** డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ సేవలను మరింత విస్తృత పరుస్తామని వ్యవస్థాపకులు బొమ్మిరెడ్డి సురేంద్రడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం డిఐఎఫ్ ఆద్వర్యంలో వివిధ ప్రయివేటు పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని సురేంద్రరెడ్డి అన్నారు. విద్యార్థుల



కుటుంబ స్థితిగతులను తల్లిదండ్రులను వేర్వేరుగా అడిగి తెలుసుకున్నారు. 2008లో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ను స్థాపించామన్నారు. ఫౌండేషన్ విద్యార్థుల ఫీజు ఖర్చులతో పాటు పుస్తకాలు, యూనిఫాం అందిస్తోందన్నారు. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిరుపేద పిల్లలను చదివిస్తున్న ట్లు తెలిపారు. ఇప్పటివరకు 136 మంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేశారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థులు పదో తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించడం చాలా సంతోషం గా ఉందన్నారు. డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ విద్యార్థులు 85 శాతం నుండి 97 శాతం వరకు మార్కులు సాధించారని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రోటరీ ఫాస్ట్ గవర్నర్ బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

### ఏపీ ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర నాయకులతో చర్చ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వివిధ శాఖల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై పలమనేరు ఏపీఎన్జీ జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు ఆధ్వర్యంలో తిరుపతికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి బి.వి.రమణలను కలిసి చర్చిం చారు. ఉద్యోగులకు అమలు కావాల్సిన పీఆర్సీ, మధ్యంతర భృతి కరువు భత్యం, సరెండర్ లీవ్ పదవీవిరమణ పొందిన



ఉద్యోగులకు ప్రయోజనాల చెల్లింపు తదితర బకాయిల మంజూరులో తీవ్ర జాప్యం, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు, సచివాలయ ఉద్యోగులకు బదిలీలో స్వంత మండలం నిబంధన తొలగింపు నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూ రు మెడికల్ ఉద్యోగుల బదిలీలలో అవకతవకలు చిత్తూరు డి.ఏంహెచ్‌వో.కార్యాలయంలో అధికారులు సిబ్బంది యొక్క అవినీతి అక్రమ వ్యవహారాలు, వాటివల్ల వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులు సచివాలయ ఉద్యోగులకు మామిడి ఫ్యాక్టరీలలో డ్యూటీలు నిర్జీవమైన ఉద్యోగుల హెల్త్ కార్డులు, పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్జీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.రమణ, పురుషోత్తం పాల్గొన్నారు.

## కుప్పంలో మహిళ పట్ల జరిగిన సంఘటన అమానవీయం

**ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.5 లక్షలు ఫిక్స్ డిపాజిట్**

**పేదల ఆర్థిక అవసరాలు అదునుగా వడ్డీ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం... ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్**

**బాధితురాలు శిరీషకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 50 సెంట్ల భూమి కేటాయింపు**

**నేరస్థులను కఠినంగా శిక్షిస్తాం - కడ పీడీ**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధి 2వ వార్డుకు చెందిన శిరీష పట్ల జరిగిన సంఘటన అమానవీయమని, బాధితు రాలి కుటుంబానికి అండగా ఉంటామని ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీలో శిరీష పట్ల జరిగిన దుర్ఘటనపై తీసుకున్న చర్యలపై బుధవారం కడ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ వివరించారు. బుధవారం కడ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ముఖ్యమంత్రి తరపున శిరీష రూ.5లక్షల చెక్కును ఆర్టీసీ వైస్‌చైర్మన్, కడ ప్రాజెక్టు అధికారి అందజేశారు. ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ కుప్పంలో శిరీష పట్ల జరిగిన దుర్ఘటన మానవత్వం తలదించుకునే ఉందన్నారు. బాధితు రాలికి ముగ్గరు పిల్లలు ఉన్నారని, పిల్లలు చూస్తుండగానే తల్లిని చెట్టుకు కట్టేసి కర్కశత్వంతో కొట్టారని తెలిపారు. వడ్డీ వ్యాపారులు పేదల ఆర్థిక అవసరాల అదును చూసుకుని రూ.10లు అంతకంటే ఎక్కువ వడ్డీలు వసూలు చేస్తున్నారని, ఇకపై అన్యాయంగా వడ్డీ వ్యాపారం చేసే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించడం జరుగుతుం దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ ద్వారా స్వయంగా బాధితురాలిని పరామర్శించారని, నేరస్థులను విడిచిపెట్టమని హామీ ఇచ్చారన్నారు. బాధితురాలి కుటుంబాన్ని ఆదు కునేలా రూ.5లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని, పిల్లల చదువులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి తో పాటు హోం మంత్రి వంగలపూడి అనిత కూడా ఫోన్ ద్వారా పరామర్శించి నేరస్థులను కఠినంగా శిక్షించి తగిన న్యాయం చేస్తామ ని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వ స్పందించే తీరు, అందించే సత్వర న్యాయాలకు ఇది నిదర్శనం అన్నారు. బాధితురాలి పిల్లల్లో ఒకరిని విజలాపురంలోని గురుకుల పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. కుప్పంలో మహిళ పట్ల జరిగిన విషాధ ఘటనను ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా తీసుకుని పరిశీలిస్తున్నారన్నారు.

కడ పిడి మాట్లాడుతూ బాధితురాలు శిరీషకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 50సెంట్ల భూమి కేటాయిం పునకు అసైన్డ్ కమిటీ తీర్మానించడం జరిగిందన్నారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, జిల్లా ఎస్పీ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని నేరస్తుడిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారని తెలిపారు. బాధితురాలికి భరోసా ఇచ్చేలా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నాయకులు కన్నన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్ , రాజారాం, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధతకే పట్టం... మూడోసారి మండల అధ్యక్షులుగా గణపర్తి

### తెదేపా మండల కమిటీ ఏకగ్రీవం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులుగా గణపర్తి కిషోర్ నాయుడును ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఈశ్వర వాక శివ కోటారెడ్డి, షేక్ జమీర్ భాషాల ఆధ్వర్యంలో చిట్టమూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. పార్టీ మండల అధ్యక్షులుగా గణపర్తి కిషోర్‌నాయుడు సమర్ధతను బలపరచడంతో వరుసగా మూడోసారి ఎన్నికకాగా, ఉపాధ్యక్షులుగా రామిశెట్టి హరినాథ్, ప్రధాన కార్యదర్శులుగా గుంపర్ల చిన్నారావు, కేతిరెడ్డి మోహన్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శులుగా ఆరూరు గిరిబాబు నాయుడు, పల్లం సునీత, మండల కార్యదర్శులుగా కే శ్రీనివాసులు రెడ్డి, అంబటి సునీత, మాలపాటి అభిషేక్, కోశాధికారిగా సన్నారెడ్డి మనోజ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఆమేరకు ఎన్నికైన మండల అధ్యక్షులు కిషోర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి చిన్నారావు, కమిటీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పచ్చ సైన్యానికి సేనాని కిషోర్ నాయుడు : గిరిబాబు నాయుడు

### గణపర్తికి ఆరూరు ఘన సన్మానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులుగా మూడోసారి ఎన్నికైన గణపర్తి కిషోర్ నాయుడు ను తెలుగుదేశం పార్టీ మండల కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన ఆరూరు గిరిబాబునాయుడు బుధవారం ఘనంగా సన్మానించి, సత్క రించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కొత్తదనాన్ని పరిచయం చేసి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగి, చిట్టమూరు మండలంలో పార్టీ నిర్మాణంలో క్రియాశీలకంగా పనిచేసి, ఎన్నిక ఏదైనా తిరుగు లేని మెజారిటీతో అన్నింటా పార్టీ జెండాను రెపరెపలాడించిన దళపతి, పచ్చ సైన్యానికి సేనాని, తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులుగా ఎన్నికైన గణపర్తి కిషోర్ నాయుడు సమర్ధతకు పట్టం కడుతూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కిషోర్ నాయుడుకు పుష్పగుచ్చం అందజేసి,గజమాలతో సన్మానించి, సత్కరించారు.

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి అన్నింటా ముందుకు నడుపుతున్న యువనేత కిషోర్ నాయుడు అంతకంతకు ఎదిగి ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. చిట్టమూరు మండలంలో తెలుగుదేశం అంటే కిషోర్ నాయుడు, కిషోర్ నాయుడు అంటే తెలుగుదేశం అన్న చందాగా విప్లవాత్మక మార్పులతో విజయాలను మూటగట్టి పార్టీని ఆకాశంలో ఉంచిన కిషోర్ నాయుడు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుం టున్నట్లు ఆరూరు ఎంపీటీసీ భార్గవి, గిరినాయుడు దంపతులు మేజర్‌న్యూస్‌కు తెలిపారు.







## ప్రతి ఫిర్యాదుపై సమయానికి స్పందిస్తూ, ప్రజలకు న్యాయం చేయడమే కడ యొక్క ముఖ్య లక్ష్యం

**– కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక – వెంటనే స్పందించిన అధికారులు ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజల అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతా సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు.

## తోతాపురి మామిడిపై ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లించే వారిపై చర్యలు తీసుకుంటాం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడి పై ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లించే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తోతాపురి మామిడి కొనుగోలు అంశంపై గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో రెవెన్యూ డివిజనల్ అధికారులతో, తాసిల్దార్లతో ఉద్యాన అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు మామిడి కాయలు పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని, చివరి కాయ వరకు ప్రభుత్వం ప్రతి మామిడి కాయకు కిలో 4 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఈ విషయం లో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దామల చెరువులోని ట్రేడర్లు రైతుల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గుజ్జు పరిశ్రమ లకు మామిడికాయలను తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజువారీగా వారికి కావలసిన మామిడికాయల సామర్థ్యాన్ని ముందుగానే తెలియచేయాలన్నారు. జిల్లాలో మామిడి పంట ఉత్పత్తి ఎక్కువగా ఉన్న కారణంగా ప్యాకింగ్ మెటీరియల్ ని సమకూర్చుకొని ప్రాసెసింగ్ యూనిట్ల కెపాసిటీని పెంచుకోవాలన్నారు. రైతులకు రావలసిన డబ్బుని త్వరలో అందించాలని, ధరల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఉద్యాన అధికారులు ఎప్పటికప్పుడు రైతుల వివరాలను సేకరించి నమోదు చేయాలని తెలియజేశారు. మండలాలలోని తహసిల్దార్లు, ఉద్యాన అధికారులు మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అట్టి సమాచారం అందరూ అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులు ప్రతిరోజు వారి ప్రాంతంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద మామిడికాయల సేకరణకు సంబంధించిన సమాచారాన్ని పాత్రికేయులకు పత్రికాప్రకటన రూపంలో పంపాలన్నారు. అట్టి పత్రికాప్రకటనల పేపర్ క్లిప్పింగ్స్ లను మరుసటి రోజున తనకు పంపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉద్యానవన శాఖ అధికారులు, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు, ట్రేడర్స్, రైతు సంఘ నాయకులు, మార్కెట్ యార్డ్ యజమానులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విలీనం విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

### విద్యార్థులతో కలిసి తల్లిదండ్రుల నిరసన

**తడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తలపెట్టిన పాఠశాల విలీనం విధానాన్ని అమలు చేయడం విరమించుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం తడ హరిజనవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలను తడ బజార్ లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో మూడు, నాలుగు, ఐదు తరగతులు విద్యార్థులను విలీనం చేసి మిగిలిన ఒకటి, రెండు తరగతి విద్యార్థులను ఈ పాఠశాల లోనే చదువుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయించడంతో అందుకు నిరసనగా పిల్లలు తల్లిదండ్రులు మా పిల్లలను అక్కడకు పంపమని ఇక్కడే ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠశాలను నిర్వహించాలని నిరసన వ్యక్తం చేశారు. తడ హరిజనవాడ నుండి బజారు లో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలకు సుమారు కిలోమీటరు దూరం ఉండడం తో ఈ రోడ్డు మార్గాన అధికంగా ద్విచక్ర వాహనాలు ,ఆటోలు నిత్యం తిరుగుతుండడంతో మా పిల్లలు ప్రతిరోజు వెళ్లి విద్య కొనసాగించలేరని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా హరిజనవాడకి సమీపంలో మద్యం షాపును కూడా నిర్వహిస్తున్నారని అక్కడకు మద్యం సేవించే వాళ్ళు అధికంగా వస్తుంటారని మద్యం మత్తులో వాహనాలను అతివేగంగా నడుపుకుంటూ వెళ్తుంటారని ఆ సమయంలో పాఠశాలకు వెళ్లే పిల్లలకు ఇబ్బందికరంగా ఉంటుందని అందువలన మా పిల్లలను అక్కడకు పంపమని ఇక్కడే ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను కొనసాగించాలని నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా అక్కంపేట గ్రామం వద్ద ఉన్న ఉన్నత పాఠశాలలో ఉన్న పిల్లలను జాతీయ రహదారికి పడమర వైపు ఉన్న ప్రాథమిక పాఠశాల కు విలీనం చేయడంతో అక్కడ కూడా ప్రతిరోజు విద్యార్థులు వెళ్లాలంటే జాతీయ రహదారి దాటి వెళ్ళవలసి వస్తుందని జాతీయ రహదారి పై నిత్యం వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తూ ఉండడంతో పిల్లలు ఇబ్బంది పడతారని తల్లిదండ్రులు వాపోతున్నారు, అంతేకాకుండా పిల్లలు యొక్క తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి పిల్లలను పోషించుకుంటూ జీవనాధారం గడపాలని, మేము పిల్లలను పాఠశాలకు తీసుకుపోయి వదిలి వస్తే కూలి పనులకు పోలేము కాబట్టి మేము కూలి పనులు అన్న మానుకోవాలి లేదా మా పిల్లల్ని డ్రాప్ అవుట్ చేయించాలి ఈ విషయంపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టి మా పాఠశాలను విలీనం చేయవద్దని తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన తెలిపారు. పై విషయం గతంలో తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు కి మెమోరాండంను సమర్పించామని ఎలాంటి స్పందన లేదని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయంపై ఎంఈఓ మల్లికార్జున రావును వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే మేము చేస్తున్నామే తప్ప అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన అర్జీని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అక్కడనుండి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పాఠశాల అందుబాటులో ఉండి బడికి వెళ్లే సౌకర్యం దూరం అయితే,మా పిల్లలందరూ బడి మానేసి డ్రాప్ అవుట్లుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. మా పిల్లలు విద్య కొనసాగించాలంటే, పాఠశాలను కూడా యధావిధిగా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లిదండ్రుల కోరారు.





## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో అక్షర భాష్యం

**– పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఈఓ టి బాపిరెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఆలయ ఈఓ టి బాపిరెడ్డి, దేవస్థానం వేద పండితులు పాల్గొన్నారు.



## శ్రీసిటీ పరిసరాల్లో ప్రమాదభరితంగా వ్యర్థాల డంపింగ్ కేంద్రాలు!

**– చెంగంబాక్కం గ్రామం వద్ద అగ్నికి ఆహుతైన వ్యర్థాలు**

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో వ్యర్థాల డబ్బింగ్ కేంద్రాలు ప్రమాదభరితంగా మారుతున్నాయి. ప్రధానంగా వివిధ కర్మాగారాల్లో పోగవుతున్న వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ కేంద్రాలకు పంపే వ్యాపారానికి డిమాండ్ బాగా పెరిగింది. లక్షల లక్షలు ఆదాయం వస్తున్న ఈ వ్యాపారానికి శ్రీసిటీ పారిశ్రామికవాడలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. శ్రీసిటీ పరిసర గ్రామస్తులే పలువురు ప్రధాన డీలర్లుగా, సబ్ డీలర్లుగా ఈ వ్యాపారాన్ని చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. స్థానికులకు ఆదాయ వనరుగా ఇది మంచి పరిణామమే అయినప్పటికీ,



పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థాల డంపింగ్ కేంద్రాల నిర్వహణ పలు ప్రమాదాలకు,ప్రజల అనారోగ్య సమస్యలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలోని మంగళవారం చెంగంబాక్కం గ్రామం వద్ద డంపింగ్ చేసిన వ్యర్థాలకు నిప్పురవ్వలు అంటుకోవడంతో అగ్నికి ఆహుతయ్యాయి. అయితే మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఊరి మధ్యలో డంపింగ్ కేంద్రాలు నిబంధనల ప్రకారం ఊరికి దూరంగా డంపింగ్ కేంద్రాలు నెలకొల్పాలి. దాని ప్రక్కనే రీసైక్లింగ్ కేంద్రాలు ఉండాలి. వాటి నుంచి ఎలాంటి దుర్వాసనలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు వహించాలి. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి. శ్రీసిటీ పరిశ్రమల నుంచి స్క్రాప్ ను సేకరిస్తున్న పలువురు ఈ నిబంధనలు భేఖాతరు చేస్తున్నారు. గ్రామాల మధ్యలోనే డంపింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలకు దీని వలన వాయు,నీటి కాలుష్య సమస్యలు తలెత్తుతూ రోగాల బారిన పడుతున్నారు. తరచూ అగ్ని ప్రమాదాలకు దారితీస్తూ గ్రామస్థులను భయాందోళనలకు గురిచేస్తోంది.

**మామూళ్ల మత్తులో అధికారులు:** గ్రామాల్లో కాలుష్య సమస్యలు,చెత్త సేకరణ కేంద్రాలపై సంబంధిత అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు. కొన్ని సందర్భాల్లో గ్రామస్థులు పిర్యాదులు చేసిన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చెవిరెడ్డి అరెస్ట్ అక్రమం - ప్రజాస్వామ్యంపై దాడి

**: ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టు అక్రమమని, ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగమని తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడింది మొదలు ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కన పెట్టి, ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు నమోదు చేసి వేదింపులకి గురిచేస్తుందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ కుట్రలలో బాగంగానే తిరుపతి జిల్లాలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నెల్లూరు జిల్లాలో కాకాణి గోవర్ధన్ రెడ్డిలను అరెస్టు చేయడం జరిగింది అని చెప్పారు. ఇలాంటి రాజకీయ కక్ష సాధింపు చర్యల వలన తాము కాని, తమ కార్యక్రతలు కాని భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# శ్రీకాళహస్తిలో 2 వేల మందితో యోగా కార్యక్రమం



- యోగాలో పాల్గొన్న జిల్లా అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది
- ప్రతి ఒక్కరు వారి దైనందిత జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొనసాగించాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరూ యోగా చేయాలి
- శ్రీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి
- ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి నుంచి బయట పడటానికి యోగాను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలి: బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొనసాగించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తి ఆలయం, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగా ను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా గౌరవ ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షలు మంది పైగా యోగాలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి ఒక్కరికి యోగా మీద శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కూడా ప్రతి ఒక్క చోట ప్రతి ఒక్క ఇంట్లో, ప్రతి ఒక్క గ్రామం, సచివాలయం పరిధిలో మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో జిల్లా స్థాయి పరిధిలో అన్ని చోట్ల కూడా 21వ తారీఖున చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేయబోతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగా మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలనీ, 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క యోగాను కొనసాగించాలని అన్నారు. యోగా మన శరీరానికి మేలు చేయడం తో పాటు ఏకాగ్రత పెరుగడం, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత, దీర్ఘకాలిక జబ్బులను కూడా నయం చేస్తుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు కూడా యోగా ను మీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి యోగా%శీ%ధ్రాలో భాగంగా మనం జిల్లాలో చాలా క్యాంపెయిన్స్ చేసాం అదేవిధంగా అత్యంత ప్రాముఖ్యమైనటువంటి మన జిల్లాలో రెండు ప్రదేశాలలో కూడా యోగా చేసాం అని తెలిపారు. శ్రీకాళహస్తీస్వర స్వామి చెంతన మనం ఈరోజు శ్రీకాళహస్తి పట్నంలో యోగా చేసుకుంటున్నాం ఇక్కడ చాలా ఆహ్లాదకరంగా ఉంది అని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నూత ఆలోచన దిశలో ఈరోజు ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. జిల్లాలో 9 లక్షలు పైగా యువత, యువకులు వృద్ధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈనెల 21 వతేదీ జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావచ్చు అని తెలిపారు. ఉరుకుల పరుగులు జీవితంలో మార్పు రావాలన్న ఆరోగ్యం బాగుండాలి అన్న యోగ అనేది తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపు తమ కోసం సమయం కేటాయించి మెదడు, ఆత్మ ప్రశాంతంగా ఉండేలా ఆనందకర జీవితం గడపాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన మంత్రిని కూడా యోగాంధ్రలో భాగస్వామి అయ్యేలా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడినుంచి దూరమయ్యేలా యోగాను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ బాపి రెడి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు మహిళలు, విద్యార్థులు, యోగా అభ్యాసకులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొంటోంది -ఎమ్మెల్యే థామస్

### - రైతులకు సబ్సిడీ పరికరాలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు.



బుధవారం గంగాధర నెల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయ యంత్ర పరికరాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని, రైతుల కోసం యంత్ర పరికరాలను సబ్సిడీ రూపంలో అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందని అన్నారు. రైతులకు ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చిత్తూరు జిల్లాలో 97 చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాల సరఫరా రాయితీ నిధులు ఒక కోటి 67 లక్షల 95 వేల సబ్సిడీ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అప్పలనాయుడు, ఏపీ ఎన్జీఓ అధ్యక్షుడు విద్యాసాగర్ లు వేర్వే రుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## మోడీతోనే దేశ ప్రగతి సాధ్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశ ప్రగతి సాధ్యమని తిరుపతి ఓబీసీ జిల్లా అధ్యక్షులు గోపి ఆచారి, బిజెపి మండల అధ్యక్షులు పవన్ కుమార్ తెలియజేశారు. వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వికసిత్ భారత్ సంకల్పసభ కార్యక్రమం ఓజిలి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు పవన్ కుమార్, మాజీ మండల కన్వీనర్, ఆరుమూళ్ళ, వరప్రసాద్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పసభ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తిరుపతి ఓబీసీ జిల్లా అధ్యక్షులు గోపి ఆచారి,బిజెపి మండల కన్వీనర్ పవన్ కూమార్, మాజీ మండల కన్వీనర్ వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నేత శేషయ్య, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు కొండూరు రవీంద్ర రాజు,శ్రీధర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, మనోహర్, మనోహర్, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### - జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని,సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలోని 1678 చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములను రాయితీపై రూ.2,67,26,984లు చెక్కును వ్యవసాయ అదికారి ప్రసాద్ తో కలసి పంపిణి చేసి రైతులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరేన్స్ హాలు నందు వ్యవసాయ శాఖదికారులతో కలసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలోని 1678 చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములను రాయితీపై రూ 2,67,26,984లు చెక్కును జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వ్యవసాయ శాఖ అదికారితో కలసి పంపిణి చేసి రైతులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం మీద వ్యవసాయ శాఖ మీద ప్రత్యేక దృష్టి పెడుతుందని, దానిలో బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానంతో ముందు చూపుతో వెళ్తున్నారని తెలిపారు . గతంలో 2018-19 ముందు రైతులకు యంత్రపరికరాలను సబ్సిడీపై అందించారని తెలిపారు. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ కు ముందుగానే మన జిల్లాలో 1678 చిన్న సన్న కారు రైతులకు సుమారుగా 6 కోట్లు విలువగల వ్యవసాయ యంత్ర పరికరములను అందించడం జరిగిందన్నారు . అందులో రాయితీ కింద రూ 2,67,26,984/-లు రైతులకు అందిస్తున్నామన్నారు. అలగే మీ ద్వారా కూడా సూచనలను సలహాలను తీసుకోవడం జరిగింద న్నారు. అందులో ఎక్కువ మంది రైతులు మినీ ట్రాక్టర్లు, రోటివేటర్లు , పవర్ స్ప్రెయర్లు , డ్రోన్లు కావాలని తెలిపారు. ఈ పరికరాలను వాడటం వలన ఎంత ఖర్చు అవుతుందనే వివరాలను కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయరంగ పరంగా రైతులకు అండగా ఉంటుదన్నారు. రైతులందరూ ప్రతి సచివాలయంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన అధికారులు ఉన్నారని, సంకేతిక పరంగా వారి సూచనలను సలహాలను కూడా తీసుకొని వ్యవసాయంలో ముందుకు పోవాలని తెలిపారు. ఏ సీజన్లో ఎటువంటి పంటలు వేయాలని తెలుసుకొని తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను పండించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయశాఖాదికారులు, జిల్లాలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులు గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే అందులో భాగంగా బుధవారం ఎ ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డిని కలసి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మున్సిపల్ కార్మికులు కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ న్యాయమైన కోర్కెలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, వినాయక, ప్రసాద్, చిన్ని, అన్బో పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. బుధవారం నాయుడు స్వగృహంలో టీడీపీ నాయకులతో కలిసి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచారిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అని తెలిపారు. ఈ నెల 21వతేదీ విశాఖ పట్రటణంలో జరుగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సత్ర వాడ ప్రవీణ్. నారాయణ యాదవ్. కొనతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. గోగినేని భాస్కర్ నాయుడు. సుబ్రహ్మణ్యం. పట్టణ ప్రజలు ప్రముఖులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అన్నారు. ఆర్.కే.ఎస్. ఆర్.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 2024-25 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అడ్వాన్స్ పరీక్షలతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 500 కన్నా ఎక్కువ మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారన్నారు. హేమంత్, గీతిక అనే ఇద్దరు విద్యార్థులు అవార్డు సాధించారు. సంజన, మాధవ, హేమలత ఎన్ ఎంఎంఎస్ కుఎం పికయ్యారు. ఈ సంవత్సరం నుండి మనబడిలో ఎన్‌సిసి. కూడా ప్రారంభించబడిందన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఈ పుస్తకాలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు సంధాని ఉపాధ్యాయులు ఉమాశంకర్, పిఈటి. మాండవ్య విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## అందుబాటులో ప్రఖ్యాత షుగర్, ఎండో క్రోనాలజీ వైద్య నిపుణులు



**గుడిపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక పిఇఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు షుగర్, ఎండోక్రైనాలజీ ప్రఖ్యాత వైద్య నిపుణులు డా. ఎ.జీ.విక్రమ్ ఏంబిబిఎస్ (యు కె), సి.సి.టి(యుకె), ప్రతి రోజూ అందుబాటులో ఉంటారని పి.ఇఎస్ యాజమాన్యం తెలియజేసింది. అదేవిధంగా టైప్-1, టైప్ -2, గర్భధారణ మధుమేహం, పిట్యూటరీ, థైరాయిడ్, అడ్రినల్ రుగ్మతలు, ఇన్సులిన్ పంప్ థెరపీ, అస్టియో పోరోసిస్, కాల్సియం లోపాలు, అధిక రక్తపోటు, హార్మోన్ సమస్యలు మొదలగు ఆరోగ్య సమస్యలకు డాక్టర్ విక్రమ్ అందుబాటులో ఉంటారని, పై సమస్యలతో బాధపడు వారు ప్రతిరోజూ స్పెషాలిటీ ఆసుపత్రి నందు వైద్య సేవలు పొందవచ్చని పి .ఇ.ఎస్ ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది.

## నీట్‌ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కేజేసీ విద్యార్థులు




**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులు నీట్ - 2025 ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని కుప్పం జూనియర్ కాలేజ్ చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలలోనే, కాకుండా నీట్ లాంటి ప్రతిష్టాత్మకమైన పరీక్షలలో కూడా మంచి ర్యాంకులతో ఫ్రీ ఎంబీబీఎస్ సీట్లను సాధించి అగ్రగామిగా నిలిచిన ఏకైక విద్యా సంస్థ కుప్పం జూనియర్ కాలేజ్ అని తెలిపారు. నీట్ - 2025 ఫలితాలలో కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులైన ఎం.శంకర్ 720 మార్కులకు గాను 548 మార్కులు, ఆర్ .రంజిత్ 720/513 మార్కులు, ఎస్.అను 720/489 మార్కులు సాధించి, అత్యున్నత ఎంబీబీఎస్ సీట్లను కైవసం చేసుకుని మెడికల్ కాలేజీలో చేరిపోతున్నారని తెలిపారు. ఈ అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను కేజేసీ చైర్పర్సన్ శాంతా నాగరాజు, ప్రిన్సిపాల్ ఎం.బి సుప్రియ, అధ్యాపకులు అభినందించారు.

## శ్రీకాళహస్తి ధర్మరాజుల దేవస్థానం తిరణాలు గోడ పత్రిక ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామీ దేవస్థానం అనుబంధ ఆలయమైన ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్స వాలు గోడ పత్రికలు బుధవారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈవో టి బాపిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాలు,పరస్పర బదిలీలపై న్యాయం చేయండి

### -చీఫ్ ఇంజనీర్‌కు ఏపీఇసీఇఏ విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నాలుగు జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న కారుణ్య నియామకాలు భర్తీ చేయాలని,అలాగే ఉద్యోగుల పరస్పర బదిలీల విషయంపై తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ ఇసీఇఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఏపీఎస్పీడీసీఎల్ కడప జోన్ చీఫ్ ఇంజనీర్ కృష్ణకుమార్ కు విజ్ఞప్తి చేశారు.మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కుమార్ ను,అదేవిధంగా కడప లేబర్ కోర్టులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డివి. రంగరాజు లను బుధవారం అసోసియేషన్ సభ్యులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసినటువంటి నాలుగు జిల్లాల జోనల్ కమిటీని వారికి పరిచయం చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో దుగ్గాయపల్లి సబ్ స్టేషన్, కమలాపురంలో తొలగించినటువంటి విద్యుత్ కార్మికుడు వెంకటసుబ్బయ్యను విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కమిటీకి, విద్యుత్ యాజమాన్యానికి, కాంట్రాక్టర్కు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుడిని తొలగించడానికి వీలులేదని కమిషనర్ తెలియజేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుడు హైకోర్టుకు వెళ్లడం జరిగిందని అక్కడ న్యాయం జరుగుతుందని కోర్టు ఆర్డర్ వచ్చేవరకు కొత్తవారిని విధుల్లోకి తీసుకోకూడదని విద్యుత్ యాజమాన్యానికి తెలియజేసి నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్మికులకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి కర్నూలు జోన్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బాలు నాయక్‌కు తమ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, కడప జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, కడప జోన్ కమిటీ నాయకులు పి.రమేష్, రాజు, హరి నరసింహ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల సమస్యలు ఎవున్నా వెంటనే పరిష్కారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** పాఠశాల సమస్యలు ఏవివున్నా వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుం దని, కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా విద్యార్థుల నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ లను అట్టహాసంగా జెడ్పీహెచ్ రాబర్ట్ సన్ పేట ఉర్దూ పాఠశాల నందు కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ , పాఠశాల చైర్మెన్ అల్లాబకష్ , వైస్ చైర్మన్ అస్మత్ ,కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, షామీర్, హెచ్ ఎం మోహన్ సింగ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడి పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల సమస్యలు ఏవివున్నా వెంటనే పరిష్కరిస్తామని జాకీర్ తెలిపారు.

## విశాఖపట్నంలో జరిగే యోగా దినోత్సవం విజయవంతం చేయండి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదీ విశాఖపట్నంలో జరిగే యోగ దినోత్సవం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా.అయుద్ ఖాన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోంది మానసిక ప్రశాంతతకు శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు అలాగే జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల లో యోగ టీచర్ వనిత మేడమ్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు .



## రూరల్ తహశీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండల తహశీల్దార్‌గా జయప్రకాష్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజాలు మర్యాద పూర్వకంగా కలసి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రూరల్ మండల నాయకులు, అధికారులతో కలసి మెలసి మండల అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## యోగాంధ్రలో ఉద్యోగులు భాగమవ్వాలి

### - ద్రావిడ ఉపకులపతి



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యోగాంధ్ర ఆరోగ్య ఆంధ్ర మాసోత్సవాలలో భాగంగా బుధవారం విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఏం. దొరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న వైజాగ్ లో నిర్వహించబడుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నందు మనమందరం భాగస్వా మ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్‌కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ పాఠశాలల పేరుతో పాఠశాలల విలీనం ఆపండి

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ప్రైమరీ పాఠశాల లు ఏర్పాటులో భాగంగా జిల్లాలో అందకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం వలన 580 ప్రాథమిక పాఠశాల లు విలీనం చేస్తున్నారని,ఇది అత్యంత హేయమైన చర్యగా అభివర్ణిస్తూ తక్షణమే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.గత వైసిపి ప్రభుత్వ హయంలో జిఓ నెంబర్ 117 ను తీసుకొని వచ్చి 3,4,5 వ తరగతులను హైస్కూల్స్ నందు విలీనం చేసారని, దీనికి సంబందించి ప్రభుత్వ పాఠశాల లకు తీవ్ర నష్టం జరుగుతుందని తాము అధికారం లోకి వస్తే జిఓ నెంబర్ 117 ను రద్దు చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పేర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇటీవలే జనవరి లో 117 జిఓ ను రద్దు చేస్తున్నామని లోకేష్ గారు ప్రకటిస్తే అందరూ హర్షించామని, అయితే దాని స్థానం లో మెమో నెంబర్ ఈఎస్ఈ 02- 13021/4/2024 ను తీసుకొని వచ్చి రాష్ట్రం లోని సుమారు 33,000 వేల ప్రాథమిక పాఠశాల లను 28000 లకు పరిమితం చేస్తున్నారని అందులో భాగంగా మన జిల్లాలో 580 ప్రాథమిక పాఠశాల లు విలీనం చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో కేవలం పథకం పేరు మార్చి అదే విధానాలను కొనసాగిస్తున్నదని వాపోయారు.

కూటమి ప్రభుత్వానికి నిజంగా ప్రభుత్వ విద్యారంగంపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పాఠశాలలు విలీనం చేయకుండా మోడల్ ప్రైమరీ పాఠశాల లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఆయా పాఠశాల ల దగ్గర విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు స్థానిక పాఠశాల ల దగ్గర ఆందోళన లు నిర్విహిస్తున్నారని, ప్రభుత్వం విలీనం నిర్ణయాన్ని విరమించుకోకపోతే జిల్లా, రాష్ట్ర కార్యాలయాల దగ్గర ఆందోళనలకు ప్రజలను సిపిఎం సమాయత్తం చేస్తామని హెచ్చరించారు.



## ఎపిఎస్ పిడిసిఎల్‌లో కారుణ్య నియామకాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎపిఎస్ పిడిసిఎల్‌లో కారుణ్య నియామకాల ద్వారా వివిధ ఉద్యోగాలకు 15 మంది ఎంపికైనట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు.ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సిఎండి కె.సంతోష రావు చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ఉద్యోగులు అత్యుత్తమంగా విధుల నిర్వహణ ద్వారా సంస్థ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(టెక్నికల్) కె. గురవయ్య,డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్,చీఫ్ జనరల్ మేనేజర్/ హెచ్‌ఆర్డి జె.రమణాదేవి, జనరల్ మేనేజర్ వై.వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

## బల్ల గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** బుధవారం గంగజాతర సందర్భంగా బల్ల పంచాయతీకి సంబంధించినటువంటి క్రీడాకారులను అర్హులుగా గుర్తించి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు పంచాయతీలోని ఆరు టీములు పాల్గొనడం జరిగింది. ఆరు టీములలో మొదటి బహుమతిగా అరుణాచలం టీం రెండో బహుమతిగా బర్కత్ టీం విజయం సాధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొని స్థానిక సర్పంచ్ విజయ్ థామస్ చేతుల మీదుగా మొదటి బహుమతి పదివేల రూపాయలు మరియు రెండవ బహుమతి ఆరు వేల రూపాయలు రవి నుండి అందించడం జరిగింది.

## అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ తమ కార్యకర్తలతో కలిసి బుధవారం ఎం.ఆర్.ఓ రాముకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో 1999 నుండి 2010 వరకు పేద ప్రజలకు ప్రభుత్వం పట్టాలు నక్క బండ , మంగళం కాలనీ, రాంపల్లి కాలనీ, గూడూరు పల్లి కాలనీ ,శాంతి నగర్, బీడీ కాలనీలో పంపిణీ చేశారన్నారు అయితే గత వైసిపి ప్రభుత్వంలో కొంతమంది ఫేక్ పట్టాలను సృష్టించి అమ్ముకుంటున్నారన్నారు 1999 నుండి 2010 వరకు ప్రభుత్వం పట్టణ పరిధిలోపేదలకు ఇచ్చిన పట్టాల లబ్ధిదారుల లిస్ట్ ఇవ్వాలని ఎం ఆర్ ఓని కోరమన్నారు.

## మౌలాబాయ్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేణుంభాకం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌలాబాయ్ ని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ఇటీవల మౌలాబాయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే బుధవారం నాయకులతో కలిసి వేణుభాకంలోని మౌలాబాయ్ నివాసానికి చేరుకుని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.కిలివేటి సంజీవయ్య వెంట నవోదయ హైస్కూల్ ఈశ్వరవాక పద్మనాభరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, నాయకులు నెలబల్లి సురేష్ రెడ్డి, జాల రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

## వికసిత భారత్ అమృత కాలం

**- విశిష్ట కార్యశాలలో వక్తగా పాల్గొన్న నరసింహులు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** 11 ఏళ్ల కేంద్ర సుపరిపాలన పేదల సంక్షేమంపై రాజంపేటలో వికసిత భారతదేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం అనే అంశంపై అన్నమయ్య జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపి ఆధ్వర్యంలో సోమవారం విశిష్ట కార్యశాల ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షులు బి నరసింహులు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల ప్రజాహిత పాలనలో దేశం సాధించిన అభివృద్ధి పారదర్శకత ప్రజాసేవా లక్ష్యాలను విశదీకరించి కేంద్ర పార్టీ ఆదేశానుసారం రాబోయే నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికార్యక్రమాలుప్రధానమంత్రిచేపట్టిన కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ మైనారిటీ నాయకులు అయూబ్ ఖాన్ జిల్లా నాయకులు హరినాథ్ రమణయ్య మ్రగారాజ్జు కత్తి రాజారెడ్డి బూదిలి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇతర మండల జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ క్రీడాకారులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ - 11, అండర్ -13, అండర్ -19 సింగిల్స్ - డబుల్ బాలికల,బాలుర జట్ల ఎంపిక జరిగింది.స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన సెలక్షన్ లో చిత్తూరు జిల్లా నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అసోసియేషన్ కార్యదర్శి పి.రామకృష్ణ, అధ్యక్షుడు కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి సి.హెచ్.కిరణ్ కుమార్,కోశాధికారి జి.శివయ్య తెలియజేశారు.ఈ పోటీలలో అండర్-11 సింగిల్స్ విభాగంలో విన్నర్ గా దేవాన్ష్,రన్నర్ గా షాహిద్,బాలికల విభాగంలో విన్నర్ గా మధులిక,రన్నర్ గా రోహిత,అండర్ -13 సింగిల్స్ బాలురు విభాగంలో విన్నర్ గా మోత్వీక్,రన్నర్ గా లిఖిత్ కృష్ణ, బాలికల విభాగంలో విన్నర్ గా ఆర్.ఎం.చౌదరి,రన్నర్ గా మనస్వి, అండర్ -19 బాలుర విభాగంలో విన్నర్ గా ప్రశాంత్,రన్నర్ గా ధీరజ్,బాలికల విభాగంలో విన్నర్ గా జీవిత, రన్నర్ గా లేస్విక నిలిచారు.డబుల్ విభాగంలో అండర్ - 11 బాలుర విభాగంలో విన్నర్స్ గా దేవాన్ష్- షాహిద్,రన్నర్స్ గా చరణ్ - బద్రి, బాలికల విభాగంలో విన్నర్స్ గా మధులిక -ఉపాజ్ఞ,రన్నర్స్ గా చరిత - మోక్షిత,అండర్ 13 బాలుర విభాగంలో విన్నర్స్ గా దేవాన్ - షాహిద్,రన్నర్స్ గా వి.కార్తీక్ -మోహిత్ రెడ్డి,బాలికల విభాగంలో విన్నర్స్ గా మధులిక -మనస్వి,రన్నర్స్ గా వి గిహిక -బి.పూజిత అండర్ 19 బాలుర విభాగంతో డి. ధీరజ్ - జీ-మిథున్ విన్నర్స్ గాను రన్నర్స్ గా ఏ.పూర్ణ - జస్వంత్ తేజ నిలిచారని వారు తెలియజేశారు. ఆగస్టులో రాష్ట్రస్థాయి సెలక్షన్స్ కు వీరు ఎంపికయ్యారని అండర్ 19 సెలెక్షన్లు విశాఖలో, అండర్ 11 సెలెక్షన్లు కడపలో,13 సెలెక్షన్లు గుంటూరులో జరుగుతాయని వారు తెలియజేశారు.ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో బ్యాట్మెంటన్ జిల్లా సెలక్షన్స్ జరిగాయని ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంట్రన్స్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు పిఎస్ఎన్ కాలేజీలో ఉచిత అడ్మిషన్లు



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలిలో నున్న పిఎస్ఎన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో తమ కళాశాల నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించిన 50 మంది ఆంధ్ర విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ మారియప్పన్ తెలిపారు.బుధవారం తిరుపతి న్యూ బాలాజీ కాలనీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడులోని తిరునల్వేలిలో గత 26 సంవత్సరాలుగా అత్యున్నత విద్యా ప్రమాణాలతో వివిధ ఇంజనీరింగ్ కోర్సులలో బోధన కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి దోహదపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ఆంధ్ర విద్యార్థులకు తమ కళాశాలలో చదువుకునే సువర్ణ అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.విద్యుత్ తో పాటు తమ కంపెనీలచే క్యాంపస్ ఎన్రోల్ నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలియజేశారు.తమ కళాశాలలో బి ఈ. బీటెక్. బి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్. బి రోబోటిక్స్ అండ్ ఆటోమోషన్ అండ్ ఆధార్ కోర్సుల లో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తున్నట్లు తెలియజేశారు.2025-26 విద్యా సంవత్సరానికి ఆంధ్ర విద్యార్థులకు ఉన్నతి విద్య చదువుకునే అవకాశం కల్పిస్తూ తిరుపతిలో సెమినార్ తో పాటు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంసెట్ పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉచితంగా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి ఇందులో 14 మార్కులు సాధించిన వారికి తమ కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. తాము నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో పాస్ అయిన తొలి 50 మంది విద్యార్థులకు తమ కళాశాలలో ఉచితంగా అడ్మిషన్ అవకాశాన్ని కల్పించనున్నట్లు తెలియజేశారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ బంగారు భవితను తీర్చిదిద్దుకోవాలని కోరారు. తిరుపతిలో తాము నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులు 8341359208ను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్రొఫెసర్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరణ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాలన్నారు. కళాశాలలో తెలుగు, ఆంగ్లం మాధ్యమాల్లో విద్యా బోధన ఉంటుందన్నారు. విద్యార్థుల ఆసక్తి మేరకు ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసీ, సిఈసి, ఎంబైపీసీ కోర్సుల్లో చేరవచ్చు అన్నారు. కళాశాలలో చేరే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందిస్తామన్నారు. ఇదే గాక విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించడానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు కళాశాలకు వచ్చి దరఖాస్తులు తీసుకోవచ్చు అని అన్నారు.

## మామిడికాయలు పక్వానికి వచ్చిన కాయలు మాత్రం కోయ్యాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని సిడి కండ్రిగ పంచాయతీలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ నాగరాజు వ్యవసాయ అధికారులు గాయత్రి, ఫ్యాక్టరీ యొక్క యాజమాన్యం మేరకు తొందరపడి పక్వానికి రాని మామిడికాయలు కోసి తీసుకురావడం వల్ల అది పండు మారడానికి ఎక్కువ రోజులు సమయం తీసుకోవడం వల్ల నాణ్యత తగ్గిపోవడమే కాకుండా ఎక్కువ ప్రాసెసింగ్ చేయడానికి ఉండదు రైతులు పక్వానికి వచ్చిన కాయలను కోసి ఫ్యాక్టరీలకు తరలించాలి ఫ్యాక్టరీల వద్ద ఆలస్యం అవుతున్నప్పుడు దయచేసి కాయలు కోతలు, కొంతమేరకు ఆలస్యం చేయాలి లేనట్లయితే కాయలు కోసి ఫ్యాక్టరీ ముందు రెండు రోజులు మూడు రోజులు నిలపడం వల్ల కాయల నాణ్యత చెడు పోతుంది పండు బారుతాయి ఏ వారం ఎంత కాపు వస్తుంది, జూన్ మాసం, జూలై మాసం, ఆగస్టు మొదటి వారం లోపల మామిడికాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు గత ఎనిమిది రోజుల నుంచి తోతాపూరి మామిడికాయలు 38 వేల టన్నులు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం జరిగింది ప్రతి రైతు పండించిన చివరి మామిడికాయ వరకు, ఆగస్టు సీజన్ వరకు సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు వెంటవెంటనే కాయలు కోసి ఫ్యాక్టరీలకు తరలించడం కాకుండా అందరూ రైతులకు అవకాశం వచ్చేలా సహకరించాలని మామిడి రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సి డి కండ్రిగ సర్పంచ్ మంగమ్మ, ఆకుల గోపి రైతు క్షేత్ర ఈ నామాలవాడ సిబ్బంది, వీఆర్వోలు,మామిడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# మామిడిపంట సేకరణ సమాచారాన్ని సరైన సమయంలో రైతులకు తెలుపుతున్నాం

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మామిడిపంట సేకరణకు సంబంధించిన సమాచారాన్ని సరైన సమయంలో రైతులకు తెలుపుతున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ముఖ్యమంత్రికి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుంచి పొగాకు, మామిడి పంటల ధరలకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై గుంటూరు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ క్రాప్ డేటా మేరకు 20,500 మంది మామిడి పంటను సాగు చేసే రైతులు ఉన్నారని, జిల్లాలో ఈ ఏడాది 1,45,000 మెట్రిక్ టన్నుల మామిడికాయలు ఉత్పత్తి కానుందన్నారు. ఇప్పటికే 2176 మంది రైతుల నుండి పంటను సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో 8 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయని, ప్రస్తుతం 15,000 టన్నులు సేకరించామన్నారు. ప్రతిరోజు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సరుకు సేకరించే సామర్థ్యం 2200 మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు. తోతాపూరి మామిడి రైతులకు మామిడిపంట సేకరణకు సంబంధించిన సమాచారాన్ని సరైన సమయంలో తెలియజేస్తున్నామన్నారు. గత వారంలో రైతులు కంగారుపడి ముందస్తుగానే పంటను కోతలుకోసేవారని, కానీ ప్రస్తుతం సచివాలయం ద్వారా ఉద్యాన సహాయకులతో రైతులందరికీ పంటకోత షెడ్యూల్‌ను ఇస్తున్నామన్నారు. ఆ షెడ్యూల్ ప్రకారం కోసిన పంటను ప్రాసెసింగ్ యూనిట్లకు తీసుకువచ్చే లా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ముందుగా వచ్చిన వారికి ముందుగా టోకన్‌లను జారీ చేసే పద్ధతిని జిల్లాలో ప్రవేశపెట్టామన్నారు. వారు తెచ్చిన మామిడికాయ లను ఏ సమయంలో అన్లోడ్ చేయడం జరుగుతుందో తెలపాలని ఫుడ్ ప్రాసెసింగ్ వారికి సూచించామన్నారు. ప్రతి ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ వద్ద సీనియర్ అధికారులను ఉంచామన్నారు. వీటికి సంబంధించి కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. మీడియాకు ప్రతిరోజు సాయంత్రం జిల్లాలో ప్రతి ప్రాసెసింగ్ యూనిట్ వద్ద ఏ మేరకు సరుకు నిల్వ ఉంది, ఎంత సేకరించారు, ఎంత పెండింగ్లో ఉంది అన్న సమాచారాన్ని తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా మీడియాలో వస్తున్న ప్రతికూల వార్తలపై ఎప్పటికప్పుడు రిజాయిండర్‌లను జారీ చేస్తున్నామన్నారు. ప్రజల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై మంచి స్పందన వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కేజీకి నాలుగు రూపాయల సబ్సిడీని అందిస్తోందన్న అంశాన్ని ప్రత్యేకంగా తెలియజేయడం జరుగుతోందన్నారు. రైతు వద్ద ఉన్న చివరి మామిడికాయ వరకు సంబంధిత ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా సేకరించడం జరుగుతుందన్న విషయాన్ని కూడా జిల్లాలోని తోతాపురి మామిడి పండించే రైతులకు తెలియజేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై విహరించిన సుందరరాజస్వామి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న సుందరరాజ స్వామివారి అవతార మహెూత్సవాలు రెండవ రోజు వైభవంగా సాగాయి. ఉదయం 10-11గం.ల మధ్య స్వామి వారికి కళ్యాణోత్సవం చేపట్టారు. మధ్యాహ్నం 3 - 4 గం.ల మధ్య శ్రీకృష్ణస్వామివారి ముఖ మండపంలో సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.45 - 6.15 గం.ల మధ్య ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రికి 7 - 8.30 గం.ల మధ్య హనుమంత వాహనంపై నాలుగు మాడ వీధుల్లో స్వామివారు విహరించారు.జూన్ 19న ముగింపు ఉత్సవాలు జూన్ 19న సుందరరాజ స్వామివారి అవతార మహెూత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 7 - 8.30 గం.ల మధ్య గరుడ వాహనంపై స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ హరింద్ర నాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ కె.చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# కలెక్టర్ సార్... రావిగుంట చెరువును కాపాడండి






(మొదటిపేజీ తరువాయి)

మట్టి తరలింపులు చేస్తున్నారు. మండల పరిధి లోని గొట్టిప్రోలు గ్రామ సమీపంలో రావిగుంట చెరువులో ఈటాచీ, జెసీబీలతో భారీగా తవ్వకాలు చేస్తు గ్రావెల్, మట్టిని టిప్పర్లలతో తరలింపులు చేస్తున్నారు. గొట్టిప్రోలు సమీపంలో తెలుగు గంగా కాలువల వద్ద ఉన్న పోర్లు కట్టులను సైతం తెగొట్టి రహదారి ఏర్పాటు చేసుకుని పగలు రాత్రి తేడా లేకుండ అక్రమ తరలింపులు పాల్పడుతున్నారు. టీడీపీకు చెందిన మాజీ మంత్రి ఇలాకాలో అక్రమ దందా నిరాటకంగా జరుగుతుంది. కొద్ది రోజులు కిందట జిల్లా కలెక్టర్ అదేశాలతో రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు రావిగుంట చెరువు ప్రాంతానికి వెళ్లి పరిశీంచారు. అక్రమ తరలింపులు చేస్తున్నాది వస్తామని గుర్తించి జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదించారు. రెండు రోజులు పాటు సబ్దతగా ఉండిన అక్రమార్కులు అధికారులను లోబరుచుకుని. జిల్లా కలెక్టర్ అదేశాలను సైతం బేబాతారు చేస్తు గ్రావెల్, మట్టి అక్రమతరలింపులను టిప్పర్లతో యథాచ్చేగా మమ్మల్ని అపేది ఎవరు మా చిన్నంగా వ్యవహరిస్తున్నారు. రోజు రోజుకూ మట్టి కొరత ఏర్పడుతుండడంతో మట్టి దొంగలు జనాల అవసరాలను ఆసరాగా చేసుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు. రావిగుంటపాడు చెరువులో కొంత మంది అక్రమార్కులు మట్టి మాఫియాతో చేతులు కలిపి రావిగుంట చెరువును గుల్ల చేస్తూ కోట్ల సంపాదిస్తూ ప్రశ్నించిన వారిని బెదిరిస్తూ రాత్రి పగలు అనే తేడా లేకుండా కొన్ని వందల టిప్పర్లతో రావిగుంట చెరువులోని మట్టి తరలిస్తూ కోట్ల గడుస్తున్నారు ఈ అవినీతి అక్రమార్కులు. ఇష్టానుసారంగా రావిగుంట చెరువుల్లోన కోట్ల రూపాయలు విలువచేసే మట్టిని ఈ అవినీతి అక్రమార్కులను మట్టి మాఫియాను పట్టుకునే అవకాశము ఉన్న ఇరిగేషన్ ,మైనింగ్, రెవెన్యూ అధికారులు అమ్యామ్యాలకు తలోగ్గి పట్టించుకోవడం లేదు. దీంతో చెరువులు ధ్వంసం అవ్వడమే కాక, కోట్ల రూపాయలు విలువ చేసే మట్టి తరలిపోతుంది. కోట్ల రూపాయలు ప్రభుత్వాదానికి నష్టం జరుగుతుంది. మట్టి మాఫియా బరితెగించి రావిగుంట చెరువులో అక్రమంగా కోట్ల రూపాయలు విలువ చేసే మట్టిని తరలిస్తుంటే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుమానిస్తున్నారు. ఈ మట్టి మాఫియాపై కనీసం ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పట్టించు కోకపోవడంపై ఈ వ్యవహారం లో అధికారుల పాత్ర ఎంత అనేది తెలియాల్సి ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



**కలెక్టర్ సార్, రావిగుంట చెరువును కాపాడండి**

రావిగుంట చెరువులో జరుగుతున్న అక్రమ తవ్వకాలను జిల్లా కలెక్టర్ సార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ మట్టి మాఫియాపై ఉక్కు పాదం మోపాలని రారు గ్రామాన్ని కాపాడాలని చెరువును కాపాడి రైతులకు, మూగజీవాలకు ఉపయోగపడే చెరువు తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ చెరువులో కొంతమంది అక్కర మార్కులు మట్టి మాఫియాతో చేతులు కలిపి వేల సంవత్సరాల నుంచి ఉన్న చెరువులను ధ్వంసం చేస్తూ గ్రామానికి ప్రమాదం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి అవినీ అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి మట్టి మాఫియా పై చర్యలు తీసుకొని వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**పర్మిషన్ పేరుతో దందా...** రావిగుంట చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టే విషయంలో ఆసక్తికరమైన సంఘటన నెలకొంది. నామ మాత్రపు పర్మిషన్ తీసుకొని భారీ స్థాయిలో చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టి వారి దందాను కొనసాగిస్తున్నారు.

**మైనింగ్ ,ఇరిగేషన్ ,రెవెన్యూ శాఖ ఉన్నట్లా.. లేనట్లా.?**

సాగరమాల రోడ్డు పేరుతో మట్టి దందా సాగిస్తున్న చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ గత కొద్దిరోజులే క్రితం అనేక ఫిర్యాదులు అందుకున్న జిల్లామైనింగ్ శాఖ అధికారులు పలువురుపైన కేసులు ఎందుకు నమోదు చేయడంలేదని వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారంరోజులుగా కోట్ల రూపాయలు విలువ చేసే మట్టి యదేచ్చగా తరలిస్తున్న జిల్లా మైనింగ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ, శాఖ అధికారులు మాత్రం ఇటువైపు కూడా కన్నెత్తి చూడలేదు. మైనింగ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ పై ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**అతివేగంగా ట్రిప్పర్లు ప్రయాణం...** రావిగుంటపాడు చెరువులో మట్టి రవాణా జరుగుతున్న సమయంలో డ్రైవర్లు టిప్పర్లను అతి వేగంగా నడుపుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు తోలుకుంటే ఎక్కువ మొత్తంలో నగదు వస్తుందన్న ఉద్దేశంతో ఏటువంటి నిబంధనలు పాటించకుండా, ట్రిప్పర్ల సౌండ్‌స్పీకర్లు పెట్టుకొని అతివేగంగా ప్రయత్నిస్తున్నారు. దీని వలన రవాణాజరుగుతున్న సమయంలో మట్టి ట్రిప్పర్ల అతివేగం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదమో జరుగుతుందని వాహనదారులు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మైనింగ్, ఇరిగేషన్,రెవెన్యూ, పోలీస్ శాఖ స్పందించి మట్టి దందా సాగించిన వారిపై చర్యలు తీసుకొని సామాన్య ప్రజల కోరుతున్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ప్రజా గొంతుకకు ఆత్మీయ సత్కారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజల సంక్షేమం. అభివృద్ధికి పాటు పడాల్సిన మాజీ సియం జగన్ రెడ్డి అరాచక వాదంతో పేట్రేగి పోతుంటే, ఎప్పటికప్పుడు మీడియా ద్వారా వైసిపి దుశ్చర్యలను ఎండగట్టిన ప్రజా గొంతుకల్లో ఒకటైన టివి5 సాంబశివరావు కి తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. దేవాలయాలు సందర్శనలో భాగంగా బుధవారం తన ఆత్మీయ మిత్రులతో కలిసి శ్రీకాళహస్తికి విచ్చేసిన టివి 5 వైస్ ఛైర్మన్ సాంబశివరావు కి స్థానిక ప్రజాస్వామ్య వాదులు, పలువురు బిసి సంఘాల నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై ముచ్చటించారు. గత వైసిపి పాలనలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజాస్వామ్య పరిరక్షకులకు అండగా నిలిచి, జగన్ రెడ్డి దురాగతాలను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో అవిశ్రాంతంగా పనిచేసిన మీడియా ప్రతినిధులలో సాంబశివరావు ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సీనియర్ నాయకులు మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి శ్రీకాళహస్తి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## పానగల్ గంగమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సారె సమ ర్పించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్ర త్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆల య నిర్వాహకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మేస్త్రి, మాజీ కౌన్సిలర్ ఆర్కడ్ ముత్తు రెడ్డి,మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి(దాస్), కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమా ర్, కంఠా ఉదయ్ కుమార్,మాజీ పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, పులి రామచంద్ర, కోళ్లూరు హరినాయుడు, ఆర్కడ్ హేమం త్, సాయి, ఆర్కడ్ కార్తీక్, మహేష్, చింటూ సాయి, గోపి, ప్రసాద్ మేస్త్రి, లీల, జనార్ధన్, ఫజల్, పీఎం చంద్ర, అస్లాం, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ, అంకయ్య పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్‌కు ఆర్థిక సాయం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చిత్తూరు 8వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అన్నపూర్ణకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల అన్నపూర్ణ ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ నేపథ్యంలో గురజాల చెన్నకేశవ నాయుడు బుధవారం అన్నపూర్ణ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50వేలు అందించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, మహిళా నాయకులు రాణమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# కుప్పంలో అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే సహించేది లేదు

**– ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మండలం రాగిమానుమిట్ట గ్రామానికి చెందిన మహిళ నస్మా పై అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు అత్తర్ బుధవారం దాడి చేయడం చాలా ఘోరమన్నారు. బాధితురాలికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున బాధితురాలికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మహిళలపై జరుగుతున్న దాడులను సహించేది లేదని, దాడికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతమైన కుప్పంలో అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హెచ్చరించారు.



## శివయ్య సేవలో ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ రాష్ట్రం ధర్మపురి నియోజవర్గం శాసన సభ్యులు షెడ్యూల్ కులాలు అభివృద్ధి,గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## రైతులకు అన్ని విధాల సహాయం

**– రైతులకు డ్రోన్స్ స్పేయర్లు పంపిణీ**

**– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, తొట్టంబేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డ్రోన్స్ ను 80 శాతం రాయితీతో రైతులకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. తొట్టంబేడు మండలం ఐదు రైతు గ్రూపులకు ఐదు డ్రోన్లను పంపిణీ చేశారు. సొంతంగా డ్రోన్ ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆపరేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రానున్న రోజుల్లో మరిన్ని డ్రోన్స్ ను వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బొజ్జల బృందమ్మ, కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేడీ అగ్రికల్చర్, ఎడిఏ అగ్రికల్చర్, ఏఓ అగ్రికల్చర్ అధికారులు, మండల అధ్యక్షులు మునిరాజా నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు, వెంకటాచలం, కొన్నలి రమేష్, రామ నాయుడు, భాస్కర్, భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, రమాదేవి, శంకర్ నాయుడు, వాసు నాయుడు, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్వరరావు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించిన టి మహేశ్వరరావు గతంలో ఇన్చార్జిగా డివైఈవోగా పనిచేస్తున్న ప్రభాకర్ రాజు పదవి విరమణ పొందారు. అదే స్థానములో వెదురుకుప్పం మండలంలో మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ పదోన్నతి పొందారు. పుత్తూరు డివిజన్ విద్యాశాఖ అధికారిగా బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఉపాధ్యాయులు, యుటిఎఫ్ సంఘం నాయకులు కలసి ఘన స్వాగతం పలికి ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డివైఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని, నాకు ఉన్న అవకాశం ఉన్నట్లయితే పరిష్కరిస్తాం లేని పక్షములు పై అధికారులకు తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు మునెయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన భవనాన్ని పడగొట్టిన ప్లానింగ్ అధికారులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పడగొట్టారు. నగరంలోని ఎర్రమిట్ట రాయల్ నగర్ నందు 30 అంకణాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు డీసీపీ ఖాన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిర్మాణాలను తొలగించారు. మూడు అంతస్తులకు అనుమతి ఉండగా అదనంగా రెండు అంతస్తులు నిర్మించడంతో అదనపు నిర్మాణాలను బుధవారం తొలగించటం ప్రారంభించారు. గురువారం సాయంత్రానికి మూడు అంతస్తులను తొలగిస్తామని అధికారులు తెలిపారు. నగరంలో అనుమతి , ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మూర్తి, ప్లానింగ్ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో నివసించే ప్రజల జీవితాలకు నష్టం కలిగించే అక్రమ గ్రావెల్ క్వారీలను రద్దు చేయాలి



**నగరి మేజర్‌న్యూస్:** సిపిఐ ఆధ్వర్యంలో నగరి రూరల్ మండలం, గుండ్రాజు కుప్పం దళితవాడ ప్రజలు ఆ గ్రామ కమిటీ నాయకులు నేతాజీ రాజ్ కోటి అధ్యక్ష తన నగరి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనాయుడు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా పాల్గొని గుండ్రాజు కుప్పం దళితవాడ అనుకొని ఉన్న కొండను గ్రావెల్ క్వారీకి అనుమతి ఇచ్చే ముందు ఆ కొండకు దగ్గరలో ఉన్న గ్రామ సభలు జరిపి అక్కడ ప్రజల యొక్క అభిప్రాయం సేకరించి దానికి అనుకూలంగా రెవెన్యూ అధికారులు ఎన్వోసీఓవలసి ఉంటుంది కానీ ఆ పద్ధతి చేయకుండా విచ్చలవిడిగా గ్రామ సభలో జరుపుకుండా గ్రావెల్ అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సభ జరిపి ప్రజల అభిప్రాయాల్ని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య,నగరి పట్టణ నాయకులు సుబ్రహ్మణ్యం మధు బాబు,గ్రామ కమిటీ నాయకులు రజినీ సందీప్ ఉమాపతి మాశిలామని భాస్కర్ ప్రేమరాజు వకీల్ శేఖర్ రామమూర్తి నటరాజన్ విజయ్ భారతి రాణి లత సంధ్య ప్రీతి అభినయ అంజలి యువజన సంఘం నాయకులు వేణుగోపాల్,నేతాజీ,దిలీప్, ఏ.జీ.ప్రశాంత్,నరేష్,సురేష్,కుమరేశ్, రాజకోటి పాల్గొన్నారు.

## పివిపురంలోని పాఠశాలను కొనసాగించండి



**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** పివిపురంలోని పాఠశాలను కొనసాగించాలని బుధవారం పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కేంద్రమైన పివి పురం పాఠశాలను మోడల్ పాఠశాలగా ఏర్పాటు చేయకుండా మారుమూల ప్రాంతంలో ఉన్న బలిజపల్లిని మోడల్ పాఠశాలను ఏర్పాటు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంపీపీ పాఠశాలలోనే 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. బలిజపల్లి కి వెళ్లడానికి విద్యార్థులు ప్రధాన రహదారిపై వెళ్లాల్సి వస్తుందని దీనితో ప్రమాదాలు జరిగే అవకాశ ఉందన్నారు. ప్రభుత్వం పాఠశాలను మోడల్ పాఠశాలగా నిర్ణయిస్తే కావలసిన గదులను గ్రామస్తులు సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ జాబ్ మేళా 126 మంది ఎంపిక




**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో మొత్తం 160 మంది శిక్షణ విద్యార్థులు హాజరయ్యారు. వాటిలో 126 మంది విద్యార్థులు వివిధ కంపెనీల ద్వారా ఎంపిక చేయబడ్డారు. ఈ జాబ్ మేళాలో 8 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ముఖ్యంగా హిందాల్కో కుప్పం నుండి వెన్నెల, స్పైబర్ డైనమిక్ కుప్పం నుండి వినీత్, సాహి ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ నుండి వంశీకృష్ణ, అమర్ రాజా బ్యాటరీస్ (బంగారుపాల్యం) నుండి జగదీష్, ఆంపినల్ బెంగళూరు నుండి హరీష్ తదితర కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఐ. శేషారెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ బి.ఆర్. హితేంద్ర కుమార్, సి ఐ టి డి హైదరాబాద్ నుండి ట్రైనింగ్ ఆఫీసర్ కళ్యాణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యా సిబ్బంది జోగేందర్, లోకేష్ మరియు ఇతర అధ్యాపకులు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ జాబ్ మేళా ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, కంపెనీలకు నైపుణ్యులున్న శిక్షణార్థులను అందించడంలో కీలకమైన దశగా నిలిచింది.

## పెద్దకొండమర్రిలో ఘనంగా గంగ జాతర



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండామర్రిలో బుధవారం గంగ జాతరను ఘనంగా నిర్వహించారు .గ్రామంలోని మూడు ప్రాంతాల్లో గల గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. నడివీధి గంగమ్మకు వివిధ పుష్పాలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. రాత్రంతా మహిళలు పిండి దీపాలతో మూడు గంగమ్మలను ఆరాధించారు. గ్రామం విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన వారితో కిక్కిరిసిపోయింది. గంగమ్మ జాతర సందర్భంగా ప్రధాన కూడలిలో నిరుమిట్లు వెలిగే విద్యుత్ దీపాలతో అలంకరించబడింది. ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సికిల్ సెల్ అనేమియా ను నివారించాలి



చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.సికిల్ సెల్ అనేమియా ను నివారించడానికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక డి ఎం హెచ్ ఓ కార్యాలయం నందు సికిల్ సెల్ అనేమియా గోడ పత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లా డుతూ 2047 నాటికి జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి ఎస్ టి పాపులేషన్ నందు సమూలంగా రూపుమాపాలని తెలిపారు. ఆ దిశగా అన్ని రకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విరివిగా రక్త పరీక్షలు చేసి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చికెన్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ గిరి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి పరీక్ష శిబిరం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 19న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం ఎన్ ఐ హాస్పిటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి కంటిలో పొరవున్నవారికి ఉచితముగా కంటి ఆపరేషన్ చేసి లెన్స్ అమర్చ బడుతుందన్నారు. వెంటనే ఆసుపత్రి వాహనంలో చెన్నైకి వెళ్ళుటకు సిద్ధముగా రావలెను అన్నారు. ఆపరేషన్ కి ఎంపికైన వారికి భోజనము వసతి నల్ల కంటి అద్దములు మందులు ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. ఇంతకుముందు కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు ఈ శిబిరంలో తప్పకుండా కంటి పరీక్షలు చేసుకొనవలయునని అన్నారు. తలనొప్పి కంటిలో నీరు కారుట కన్ను అదురుట కంటిలో మంటలు దగ్గర చూపు దూరపు చూపు కంటికి సంబంధించిన వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఏ సమస్యలున్నా నా దృష్టికి తీసుకురండి

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**నాయుడు పేట,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను నేరుగా వెళ్లి తెలుసుకొని పరిష్కరించడానికే 'గుడ్ మార్నింగ్ సుళ్లూరుపేట' కార్యక్రమం ప్రవేశపెట్టినట్లుప్రజా సమస్యలను నేరుగా వెళ్లి తెలుసుకొని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని మునిరత్నంనగర్ కాలనీలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, అధికారులు, నాయకులతో కలిసి గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేటలో ఆయా శాఖల అధికారులు అందరు అందుబాటులో ఉంటారని ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగక పోవడంతో సమస్యలు అధికంగా ఉన్నాయని వాటన్నింటిని నాలుగేళ్లలో పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. వార్డుల్లో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, తశీల్దార్ రాజేంద్ర, ఎంఈఓ బాణాల మునిరత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు , పసల గంగాప్రసాద్, అవధానం సుధీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకే ప్రాధాన్యం : చీమ చిటుక్కుమన్నా చేధిస్తాం

**- జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు అమలు చేయండి - కలెక్టర్**




**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో జీవకోనలో 40 ప్రాంతాల్లో 120 అధునాతన సాంకేతిక టెక్నాలజీతో సీసీ కెమెరాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ చీమ చిట్టుక్కు మన్న వెంటనే సమాచారం తెలిసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అకతాయిల ఆగడాలను, అసాంఘిక శక్తుల కాళ్లకు కళ్లెం వేసే విధంగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అయ్యప్ప సలహా మేరకు 31 లక్షల రూపాయల బడ్జెట్ తో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఏ ఎస్ పి రవి మనోహరాచారి, హైదరాబాద్కు చెందిన ఫ్రీడమ్ ఆయిల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ భక్తవత్సలం, సిఐ రామకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ దాడులు.. స్కూల్ బస్సుల స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ నాలుగు బృందాలుగా పాఠశాల కళాశాల బస్సులపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంలో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండాలని వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం లేని బస్సులను నడప రాదని ఇదివరకే రవాణాశాఖాధికారి స్కూల్ పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. మోటార్ వాహనాల నియమ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 15 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఇందులో పర్మిట్ లేకుండా రెండు వాహనములు ,సామర్థ్య ధ్రువీకరణ అనుమతి పత్రం లేకుండా నాలుగు త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలు నాలుగు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనం ఒకటి ఉండటం పట్ల రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలను ముమ్మరంగా చేయాలని చేయించారు. మోటార్ వాహనాల రూల్ 185 ( %+%) ప్రకారము వాహన యాజమాన్యం డ్రైవర్లు విధిగా అన్ని నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ , స్కూల్ యాజమాన్య కమిటీ సమన్వయంతో కలిసి విద్యార్థుల భద్రతకు భవిష్యత్తుకు ఎలాంటి భంగం కలగకుండా చేయాలని రవాణా శాఖ అధికారి కోరడం జరిగింది. ఈ తనిఖీలు కరకంబాడి సర్కిల్, రామాంజపల్లి జంక్షన్, రేణిగుంట రోడ్డు తిరుచానూరు రోడ్డు యందు నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్ రమణ నాయక్ పాల్గొన్నారు. అన్ని పాఠశాల కళాశాలల వాహనాల అపరాధ రుసుము రెండు లక్షల రూపాయలు విధించడం జరిగిందని. అగ్నిమాపక నియంత్ర పరికరము లేని మూడు బస్సులపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది.

## స్టేట్ ఎస్టి సెల్ జాయింట్ సెక్రటరీగా కే. ఎం నాగరాజ



**పలమనేరు, మేజర్ న్యూస్:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లాకు చెందిన దిగువ పేర్కొన్న నాయకులను పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో నియమించడమైనది. ఇందులో పలమనేరు పట్టణానికి చెందిన కౌన్సిలర్ కే. యం నాగరాజును స్టేట్ ఎస్ టి, సెల్ జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగినది. ఎందుకు మాజీ మంత్రివర్యులు, పుంగనూరు శాసనసభ్యులు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్ వెంకటే గౌడ కు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు ఈ పదవి వచ్చినందుకు మాజీ ఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగులో నల్లి నివారణకు జాగ్రత్తలు పాటించాలి

**వ్యవసాయ శాఖ ఏడిఏ నాగార్జునసాగర్**



**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** ఎడగారు వరి సాగులో నల్లి నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకో వాలని వ్యవసాయ శాఖ ఏడిఏ నాగార్జునసాగర్ సూచించారు. బుధవారం నాయుడుపేట మండలం లోని అన్నమేడు,పుదూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ నాగార్జున సాగర్ ఏడగారు వరి సాగులో నల్లి నివారణకు తీసువలసిన జాగ్రత్తలు వివరించారు. నల్లి సోకిన వరి పైరు ఆకులు తెల్లగా మారిపోయి ఆకులు పైన తెల్లటి చుక్కలు ఏర్పడుతాయని తెలిపారు. దీని నివారణకు ఓబెరాన్,ఓమిటీ, ప్రొఫైనోఫోస్ వంటి మందులు పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్,పలువురు రైతులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ క్వారీని నిలిపివేయాలి



**నగరి మేజర్ న్యూస్ :** నగరి రూరల్ మండలం గుండ్రాజు కుప్పం గ్రామసభలో బుధవారం జరుగు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నాను జయప్రదం చేయండి.సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ డిమాండ్. నగరి రూరల్ మండలం,గుండ్రాజు కుప్పం దళితవాడ లో ఆ గ్రామ కమిటీ నాయకులు వేణుగోపాల్ రాజ్ కోటి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా పట్టణ కార్యదర్శి వేలన్ పాల్గొని గుండ్రాజు కుప్పం దళితవాడ అనుకొని ఉన్న కొండను గ్రావెల్ క్వారీకి అనుమతి ఇచ్చి విచ్చలవిడిగా గ్రావెల్ తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నాను. రెవెన్యూ అధికారులు ఎన్వోసీ ఇచ్చే సందర్భంగా గ్రామ సమస్యలపై గ్రామ సభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను సేకరించి తరువాత గ్రామస్తుల యొక్క ఇబ్బందులను వారి సమస్యలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి తరువాత క్వారీలకు అనుమతివ్వాలి కానీ ఈరోజు గ్రామసభ జరుపుకుంటానే గ్రామస్తుల అనుమతి లేకుండా క్వారీలకు ఇవ్వడాన్ని రెవెన్యూ అధికారుల యొక్క నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాము. ఆ కొండ వలన పక్కనున్న చెరువు నీరు నుండి వ్యవసాయ భూములకు తాగునీటికి ,మరియు మేకలు ఆవులు, బర్రెలు,గొర్రెలు మేతకు ఇబ్బంది లేకుండా జీవిస్తున్నారు ఇప్పుడు పూర్తిగా క్వారీలకు అనుమతి ఇచ్చినందువలన అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సభ జరిపి ప్రజల అభిప్రాయాల్ని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య,నగరి పట్టణ కార్యదర్శి.వేలన్ గ్రామ కమిటీ నాయకులు వెంకటయ్య మాశిలామని నటరాజన్ విజయ్ సౌర్యమ్మ చిట్టెమ్మ విజయమ్మ మేరమ్మ యువజన సంఘం నాయకులు వేణుగోపాల్,నేతాజీ,దిలీప్, ఏ.జీ.ప్రశాంత్,నరేష్,సురేష్, కుమరేష్, రాజకోటి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పురపాలక సంఘం కార్మికులు అందరికీ అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం అందచేశారు. బుధవారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ వెంకటేశ్వర్లును కలసిన కార్మికులు "తల్లికి వందనం" పథకంలో మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్, పారిశుధ్య, కార్మికులందరికీ వర్తింపజేయాలని కోరారు. , రాష్ట్ర,జిల్లా కమిటీ లు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయం ముందు ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం గూడూరు పట్టణ కార్యదర్శి ధారా.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. పట్టణాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల అవసరాలను వెంటనే తీరుస్తున్న వీళ్ళకి ఎటువంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, కె.వి.పి.ఎస్ అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య,ము మున్సిపల్ కమిటీ సభ్యులు భూలోక మురళి, గూడూరు మణి, డి.మణెమ్మ, కె. నారాయణమ్మ పాల్గొన్నారు.




## డయేరియాపై అవగాహన తప్పనిసరి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అనుసరించి డయేరియా పైప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ అన్నారు.చంద్రగిరి మండల పరిధిలోని బుధవారం నరసింగాపురం,దిగువ రెడ్డి వారి పల్లి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ చంద్రగిరి కోలొకేటడ్ నరసింగాపురంప్రాథమిక ఆరోగ్య కేంద్రము, దిగువ రెడ్డి గారి పల్లి నందు 104 సెషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. వారు ఎన్ సి డి, సిడి, అభా ఐడి, ఆర్ సి హెచ్, తదితర అంశాలపై సమీక్షించారు. ఎన్ సిడి/ సిడి సర్వే, అభా ఐడి వేగవంతం చేయాలని పెర్ఫార్మాన్స్ పెంచాలని ఆదేశించారు. రికార్డులు పరిశీలించారు. స్టాఫ్ డయేరియా కార్యక్రమము పైన విస్తృత ప్రచారం చేయాలన్నారు.గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో104మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, సూపర్వైజర్ శ్యామల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆండారెడ్డిపల్లి మాతమ్మ జాతరకు విరాళం

**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం తగ్గువారి పల్లి పంచాయతీ ఆండారెడ్డిపల్లి గ్రామంలోని మాతమ్మ జాతరకు శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్‌నాయుడు రూ.10వేలు ఎన్ఆర్ఐ వల్లేరుకళ్యాణ్ రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మాతమ్మ జాతరకు విరాళం అందిస్తామని తెలియజేశారు. అండారెడ్డిపల్లి మాతమ్మ జాతర కమిటీ మెంబర్స్, గ్రామస్తులు మాట్లాడుతూ మాతమ్మ జాతరకు తన వంతు సహాయం చేసిన శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు కి, ఎన్నారై వల్లేరు కళ్యాణ్ కు మాతమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో, బుజ్జి నాయుడు, నరేష్ పాల్గొన్నారు.



## జాతరలో తగ్గువారిపల్లి ఉప సర్పంచ్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని తగ్గువారి పల్లి పంచాయతీ ఆండారెడ్డిపల్లి గ్రామంలోని మాతమ్మ జాతరకు తగ్గువారి పల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు అతని అనుచరులు, మాతమ్మ జాతరకు ఆంధ్ర రెడ్డి పల్లి గ్రామస్తులు ఆహ్వానించి దుస్సాలతో, గజమాలతో సత్కరించి, మాతమ్మ జాతర అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం అండారెడ్డిపల్లి గ్రామస్తులు లోకనాథనాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అండారెడ్డిపల్లి మాతమ్మ జాతర కమిటీ మెంబర్స్, గ్రామస్తులు, లోకనాథ నాయుడు, గిరి, యూత్ మహేష్, షబ్బీర్, సోము, ఉమాపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.



## పెద్దకొండమర్రిలో ఘనంగా గంగ జాతర

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండామర్రిలో బుధవారం గంగ జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మూడు ప్రాంతాల్లో గల గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. నడివీధి గంగమ్మకు వివిధ పుష్పాలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. రాత్రంతా మహిళలు పిండి దీపాలతో మూడు గంగమ్మలను ఆరాధించారు. గ్రామం విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన వారితో కిక్కిరిసిపోయింది. గంగమ్మ జాతర సందర్భంగా ప్రధాన కూడలిలో నిరుమిట్లు వెళితే విద్యుత్ దీపాలతో అలంకరించబడింది. పలువురు యువతీ యువకులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## గంగమ్మ జాతరలో తెదేపా నాయకులు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం గ్రామంలో బుధవారం జరిగిన గంగమ్మ జాతర కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంద్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ తదితరులు భారీ పూలమాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి హారతులు పట్టి పూజలు నిర్వహించారు. తెదేపా నాయకులకు స్థానిక గ్రామస్తులు, తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు జయచంద్రనాయుడు, శశికర్ బాబు, వెంకటేష్ యాదవ్, రఘు, క్లస్టర్ ఇన్చార్జులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యనారాయణపురంలో నీలిమ(29) కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అలిపిరి హెడ్ కానిస్టేబుల్ రజాక్ సాహెబ్ కథనం మేరకు మృతురాలు నీలిమ బాబు రెడ్డి అనే వ్యక్తితో 8 సంవత్సరాల క్రితం ప్రేమించి వివాహం చేసుకుంది. వారి జీవితం కొద్ది సంవత్సరాలు అన్యోన్యంగా కొనసాగడంతో ఆరుసంవత్సరాల పాప వారికి పుట్టింది. భార్య భర్తలు ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో నాలుగేళ్ల నీలిమ భర్తతో విడిపోయి సత్యనారాయణపురంలో ఉంటున్న తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన నీలిమ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి మణి అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎస్ వి మెడికల్ కళాశాలకు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ రజాక్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టులే

**సూళ్లూరు పేట: మేజర్‌న్యూస్:** స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ లే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సూళ్లూరుపేట నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో సుధాకర్ రెడ్డి అధ్యక్షత తిరుపతి జిల్లా 2వ మహాసభల విజయ వంతం కోసం ఆహ్వాన సంఘం సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మృతి చెందిన వారికి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం రెండు నిమిషాలు పాటు మౌనం వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న మహాసభలకు ప్రాధాన్యత కూడుకున్నది అన్నారు. ఈ నేపథ్యంలో శాఖ మహాసభల నుండి రాష్ట్ర, జాతీయ మహాసభల వరకు ఘనంగా నిర్వహించాలని సూచించారు. నాడు ప్రతి రైతుకు భూమి ఇవ్వాలని భూ పోరాటాలు నడిపిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరడంతో గత ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలు గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాను అని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. తిరుపతి జిల్లా సీపీఐ 2 వ మహాసభలు విజయవంతానికి ప్రతి నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామం అని ఈ మహాసభల సందర్భంగా పార్టీ ప్రతిష్టత ను పెంచే విధంగా సూళ్లూరుపేట పట్టణంలో మహాసభలు నిర్వహణ కు అందరూ సహరించాలని కోరారు. ఈ కార్య ప్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పార్ధసారథి,ప్రభాకర్,విశ్వనాధ్ కే రాధాకృష్ణ, ఆనంద్, శశి కత్తి రవి పాల్గొన్నారు.



## డ్రోన్ నిఘాతో అప్రమత్తమైన గంజాయి మత్తులో ఉన్న యువత

### పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు
### మరో ఆరు మంది పరారీ

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** డ్రోన్ కెమెరా నిఘాతో మందు బాబులతో పాటు గంజాయి మత్తులో ఉన్న యువత ను అరికట్టడంలో డ్రోన్ ఈగల్ టీం ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ నాయుడు కాలనీ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నది ముళ్ళ పొదల్లో ఎనిమిది మంది మత్తు ఇంజక్షన్లను తీసుకోవడంతో పాటు మత్తు టాబ్లెట్లు డ్రోన్ కెమెరాకు పట్టుబడ్డారు. వెంటనే అప్రమత్తమైన డ్రోన్ ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నేతృత్వంలో సిబ్బంది తిరుచానూరు పోలీసులను అప్రమత్తం చేశారు. డ్రోన్ కెమెరాను పసిగట్టిన మత్తులో ఉన్న యువత మత్తుమందులను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిలో ఇద్దరు పోలీసులకు పట్టుబడ్డారు. మిగిలిన 6 మంది పోలీసులకు దొరకకుండా పరారయ్యారు. పట్టుబడిన వారిలో ఒకరు తిరుచానూరు పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పరారైన మరో ఆరుగురి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

